నాంపల్లి క్రిమినల్ కోర్టులో గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సభ్యుడిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ – గోల్నాక, మార్చి 28

నల్లకుంటలో కిషన్‌రెడ్డి పర్యటన

నల్లకుంటలో పర్యటించి స్థానికుల సమస్యలు తెసుకుంటున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, మార్చి 28 : బస్తీబాటలో భాగంగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం నల్లకుంట డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించారు. కార్పొరేటర్ వై.అమృత, పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.గౌతంరావులతో కలిసి చైతన్యనగర్, సంజీవయ్యనగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాలలో పాదయాత్ర చేశారు. బస్తీల పెద్దలు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులను కలిసి ముచ్చటించారు. నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్‌రాజు, డివిజన్ కన్వీనర్ కె.బి.నర్సింగ్‌రావు, మధుసూదన్‌యాదవ్, మురళి, శ్రీనివాస్, ధర్మేందర్, లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

హర్రాస్‌పెంటలో ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ, మార్చి 28: హిందూ శ్మశానవాటిక ప్రభందక సమితి ఆధ్వర్యంలో హర్రాస్‌పెంట ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రతిరోజూ నిర్వహిస్తున్నట్లు అంబర్‌పేట శ్మశానవాటిక ప్రభందక కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావు తెలిపారు. బీపీ, షుగర్, నరాలు, నడుము, మెడ, లావు, పొట్ట తగ్గడానికి అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 7286070331లో సంప్రదించవచ్చును.

దేశంలో 70 శాతం మహిళలకు ఐరన్ లోపం

నిజాం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నర్మదా హెచ్

సుల్తాన్‌బజార్,మార్చి 28 : పేద, ధనిక భేదం లేకుండా దేశ వ్యాప్తంగా 70 శాతం మహిళలు ఐరన్, క్యాల్షియం లోపంతో బాధపడుతున్నారని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నర్మదా హెచ్ పేర్కొన్నారు. ఈ మేరకు నిజాం కళాశాలో కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురు వారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ఇటీవల గ్రామాల్లో జరిపిన ఓ అధ్యయనంలో నాలుగు పదుల వయస్సులోనే మహిళలు 80 ఏండ్ల వయసులో ఉన్నట్లుగా కనిపిస్తున్నారని, దీనికి ప్రధాన కారణం ఐరన్, క్యాల్షియం లోపమేనని అన్నా రు. ఈ విటమిన్ల లోపంతో మహిళలు రక్త హీనత, ఎముకల బలహీనత బారిన పడుతున్నారని, ఐరన్ అండ్ క్యాల్షియం సమృద్ధిగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. 12 ఏళ్ల నుంచి 22 సంవత్సరా వయస్సు గల బాలిక ల ఆరోగ్యం పట్ల వారి కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 40 ఏండ్లు దాటిన ప్రతి మహిళ గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండటానికి మూడు దశల్లో వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు. జంక్ ఫుడ్, బేకరీ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు శాతం విపరీతంగా పెరుగుతుందని, థైరాయిడ్ హార్మోన్స్ ఇన్‌బాలెన్స్, డయాబెటీస్ తదితర రోగాలు వస్తాయని వీటికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కోర్ట్ రిటైర్డ్ ప్రిన్సిపల్ జడ్జి ఉదయ గౌరీ మాట్లాడుతూ.. తనలో ఉన్న శక్తిని గమనించి కోరుకున్న రంగంలో అవకాశాలను వెతుక్కోవాలని విద్యార్థులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ హైకోర్టు ప్లీడర్ షాజియా పర్వీన్ మాట్లాడుతూ మహిళల్లో ఎంతో శక్తి దాగి ఉందని పోరాడి ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా ఆరుగురు మహిళా స్వీపర్లకు బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు. నోవో స్పేస్ డైరెక్టర్ ఇంజినీర్ వి.చెన్నకేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, కళాశాల ఎంపవర్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ ఎస్. స్రవం తి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ గీత, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రేణుక, డాక్టర్ బి. మాధవీలత, సిబ్బంది పాల్గొన్నారు.

లా విద్యార్థులకు కెరీర్ అవేర్నెస్

చిక్కడపల్లి, మార్చి 28 : బాగ్‌లింగంపల్లి లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో గురువారం లా కళాశాల, ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో లా విద్యార్థులకు కెరీర్ అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ ఢిల్లీకి చెందిన ఐసీఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ సీఎస్ రాజవోలు వెంకటరమణ, ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సీఎస్ లక్ష్మీనారాయణ గుప్తా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వారి న్యాయ అధ్యయనాలతోపాటు కంపెనీ సెక్రటరీ కోర్సును అభ్యసించే అవకాశం గురించి వివరించారు. కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ న్యాయ విద్యాను కలపడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ సృజన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యాసంస్థల కార్యదర్శి జి.వినోద్ పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న రాజవోలు వెంకటరమణ, లక్ష్మీనారాయణగుప్తా తదితరులు

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలుపించుకుందాం

బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన సునీల్ బిడ్లాన్ తదితరులు

కాచిగూడ,మార్చి 28: పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని బీఆర్ఎస్ నాయకుడు సునీల్ బిడ్లాన్ అన్నారు. గురువారం గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతు ప్రకటించి, మాట్లాడుతూ ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, పోరాడిన నాయకుడని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఓడించి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బబ్లూసింగ్, అంటోని తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బంది అవగాహన ర్యాలీ

ఈ సేవా వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది

ముషీరాబాద్, మార్చి 28: బస్తీలు, కాలనీల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు సహకరించాలని, రోడ్లపై చెత్త వేయకూడదని కోరుతూ జీహెచ్ఎంసీ సర్కిల్-15 పారిశుధ్య సిబ్బంది, అధికారులు గురువారం అడిక్‌మెట్ డివిజన్‌లోని పలు బస్తీల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్లపై ఇష్టం వచ్చినట్లు చెత్త వేయకుండా ఆటో టిప్పర్‌లు, రిక్షాలను సద్వినియోగం చేసుకొని సహకరించాలని నినాదాలు చేశారు. రాంనగర్ ఈ సేవా వద్ద నిర్వహించిన ర్యాలీలో పారిశుధ్య విభాగం సూపర్ వైజర్ గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకుడు నేత శ్రీనివాస్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో నీటి సమస్య పరిష్కారం

వేసవిలో కాలనీలలో తాగు నీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చర్యలు తీసుకుంటున్నట్లు గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు పి.సంతోష్ అన్నారు. గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కొన్ని రోజులుగా చేతిపంపులు పాడవటంతో బస్తీ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గురువారం ఎమ్మెల్యే దృ ష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సొంత ఖర్చుతో వెంటనే చేతి పంపుకు మరమత్తులు చేయించి, స్థానికులకు అందుబాటులోకి తీసుకుపచ్చారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్, శ్రీనివాస్, సద్దాం, కిషన్, మోహిన్, శంకర్, రాజు పాల్గొన్నారు. – కాచిగూడ, మార్చి 28

వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

చిక్కడపల్లి, మార్చి 28 : చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం హుండీ లెక్కించారు. దేవాలయం వ్యవస్థాపక వంశీయుడు కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈఓ రామాంజనేయులు మాట్లాడుతూ.. 3 నెలలకు గాను రూ. 21,67751 వచ్చినట్లు తెలిపారు.

శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో పూజలు

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో సంకట హరచతుర్థశి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారికి శతకల శాభిషేకం పూజలు చేశారు. కార్యనిర్వాహణాధికారి లక్ష్మారెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులతో సమావేశం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం జీహెచ్ ఎంసీ సర్కిల్-13 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్, కార్వాన్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శశిరేఖ వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లలో అవగాహన కల్పించడం, బూత్‌ల మార్పిడి, ఎన్నికల నిర్వహణపై రాజకీయ నాయకులతో ఆమె చర్చించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణ దాస్, సత్యనారాయణ, బీజేపీ నాయకులు జెన్న సుధాకర్, ఎంఐఎం నాయకులు మాజీద్, కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 28

హక్కులను సక్రమంగా అమలు చేయాలి

రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా అమలు చేయాలని పలు మహిళా సంస్థల ప్రతనిధులు అన్నారు. భూమిక, గ్రామ్య రీసోర్స్ సెంటర్, వేదిక సం యుక్త ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ హక్కులు మా స్వరం అనే పేరట సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా భూమిక సంస్థ ప్రతినిధి సీహెచ్ సత్యవతి, వేదిక సంస్థ డైరెక్టర్ జయ, ప్రశాంతి, నందినీరావు, డాక్టర్ రుక్మణిరావు తదితరులు హాజరై ప్రసంగించారు. – చిక్కడపల్లి, మార్చి 28

నీటి పొదుపుతోనే మన భవిష్యత్

ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని జలమండలి, యాక్షన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన నీటి పొదుపుపై అవగాహన కార్యక్రమం గురువారంతో ముగిసింది. చివరి రోజు కార్వాన్‌లోని కుల్సుంపురా మున్సిపల్ పార్కులో స్థానిక వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించి వారితో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. నీటి పొదుపును ప్రతి ఒక్కరూ పాటించాలని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. – కార్వాన్, మార్చి 28

జియాగూడలో సమస్యల పరిష్కారానికి కృషి

డివిజన్‌లో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దర్శన్

కార్వాన్, మార్చి 28 : జియాగూడ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ బోయిని దర్శన్ తెలిపారు. డివిజన్‌లో ఉన్న పలు సమస్యలను ఆయన జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పరిశుభ్రత పాటించాలి..

గుడిమల్కాపూర్ డివిజన్‌లోని వీరభద్ర స్వామి ఆలయం సమీపంలో గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను జీహెచ్ఎంసీ సిబ్బంది గురువారం తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ అనూరాధ, ఎస్ఎస్ అమిత్‌లతో పాటు స్థానిక నాయకులు దేవర వంశీ, వేణు గౌడ్, మధుసూదన్, ఎస్ఎఫ్ఏ మహేందర్ తదితరులు పాల్గొన్నారు. – కార్వాన్, మార్చి 28

దోమలగూడలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్..

దోమలగూడలోని భీమా మైదాన్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న సెంట్రల్ జోన్ అదనపు డీసీపీ ఆనంద్ తదితరులు

కవాడిగూడ,మార్చి 28: త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సెంట్రల్ జోన్ అదనపు డీసీపీ ఆనంద్ అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గాంధీనగర్ ఏసీపీ వై. మొగిలయ్య, దోమలగూడ, గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్‌లు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డి.రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ ఫ్లాగ్‌మార్చ్‌లో 10 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

కార్యక్రమంలో లేక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, దోమలగూడ డీఐ వరప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పండ్ల వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దు..

రంజాన్ మాసంలో పండ్ల, ఫుట్‌పాత్ వ్యాపారులను ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులకు గురిచేయవద్దని ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ఖాద్రి అన్నారు. గురువారం సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుతో ఎమ్మెల్సీ సమావేశమై నయాపూల్ బ్రిడ్జిపై పండ్ల, ఫుట్‌పాత్ వ్యాపారులను ట్రాఫిక్ పోలీసులు వేధించడం ఆపాలని ఆయన పేర్కొన్నారు.

– ఆబిడ్స్, మార్చి 28

దోమల నివారణకు చర్యలు

కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో దోమల నివారణకు జీహెచ్ఎంసీ సర్కిల్ -13 ఎంటమాలజీ అధికారులు చర్యలు చేపట్టారు. డ్రోన్‌తో రసాయనాల పిచ్‌కారీ చేశారు. ఈ పనులను జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎండీ.నసీరుద్దీన్ పర్యవేక్షించారు.

– మెహిదీపట్నం, మార్చి 28

మల్లన్న ఆలయ వార్షికోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

కార్వాన్, మార్చి 28 : తాళ్లగడ్డలో నెలకొని ఉన్న శ్రీ మల్లన్న, భ్రమరాంబ, గొల్లకేతమ్మ, నందీశ్వర సమేత ఆలయంలో ద్వాదశ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తాళ్లగడ్డ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల రాజగోపాల్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నారెడ్డి దుర్గాదాస్ తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

వృద్ధులకు అండగా ఉంటాం..

వృద్ధులకు అండగా ఉంటామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ప్రభుత్వ అధికారులు వృద్ధులకు పథకాలను అందించడానికి కృషి చేయాలని, వారికి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గురువారం టోలిచౌకిలో ఎమ్మెల్యేను పలువురు వృద్ధులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. వృద్ధులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 28

చికిత్స పొందుతూ యువతి మృతి

కాచిగూడ,మార్చి 28: ప్రమాదవశాత్తు రైలు దిగుతుండగా ఓ యువతి జారిపడి తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్సపొందుతూ మృతి చెందింది. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్‌కు చెందిన రమేశ్ భార్య అనిత(28)ఈ నెల 26న కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-2లో ఎంఎంటీఎస్ రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయమైంది. వెంటనే రైల్వే పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ గురువారం ఆమె మృతి చెందింది. కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

అన్నదానం

మారేడ్‌పల్లి, మార్చి 28 : వెస్ట్ మారేడ్‌పల్లిలోని సాయిబాబా ఆలయంలో గురువారం కాంగ్రెస్ నాయకుడు శ్రీ గణేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయిబాబా మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

టీవీవీపీ ఆసుపత్రుల్లో ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మె

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ

టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహా, తదితరులు

సుల్తాన్‌బజార్, మార్చి 28 : తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో పని చేస్తున్న సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. ఈ మేరకు గురువారం టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్‌ను ఆయన యూనియన్ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక ఆసుపత్రులలో ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని నగరంలోని ఆసుపత్రులలో మూడు నెలలుగా వేతనాలు లేవని ఈ నెల 26వ తేదిన నుంచి దవాఖానాలలో రోజు ఒక గంట నిరసన తెలియజేస్తున్నామని, ఈ నెల 31వ తేదిలోపు పూర్తి జీతాలు చెల్లించలేని పక్షంలో ఏప్రిల్ ఒకటి నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన కమిషనర్‌కు వివరించారు. జిల్లాలలోని ఆసుపత్రుల్లో కాంట్రాక్టర్లు కనీస వేతనం ఇవ్వడం లేదని అన్నారు. టీవీవీపీ నుంచి ఇచ్చిన సర్కులర్‌ను సైతం అమలు చేయడం లేదని తక్కువ జీతాలు ఇస్తున్నారని అడిగిన కార్మికులపై కాంట్రాక్టర్లు దాడులకు తెగబడుతున్నారని ఆయన అన్నారు. ఈ విషయంపై టీవీవీపీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ జీతాల విషయమై హెల్త్ సెక్రటరీకి వివరిస్తానని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి. సంతోషి, అంజమ్మ, తులసి, తలారి క్రిష్ణ, సత్యనారాయణ, పద్మ, సత్తమ్మ, సంధ్య, నవీన్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

అహ్మద్‌నగర్‌లో ఇఫ్తార్

అహ్మద్‌నగర్ డివిజన్ సయ్యద్ నగర్‌లో ముస్తాఫా మసీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 28

ఫిట్‌మెంట్ సమస్యలను పరిష్కరించాలి

చిక్కడపల్లి, మార్చి 28 : దివ్యాంగుల(వినికిడి లోపం)డీడీఈఏ వారికి 2వ పీఆర్‌సీ, ఫిట్‌మెంట్ సమస్యలను పరిష్కరించాలని డెఫ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం పీఆర్‌సీ కమిషన్ చైర్మన్ శివశంకర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు కె.శివానందం. ఎన్.శివప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైకల్య లోపం ఉన్న వారికి రోస్టర్ పాయింట్స్ 1 నుంచి 100, 101 నుంచి 200, 201 నుంచి 300, 301 నుంచి 400 వరకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఉన్నాయని తెలిపారు. రోస్టర్ పాయింట్స్ వందలో 31, 131, 331 అమలులో ఉన్నవని తెలిపారు. తమ సమస్యను పీఆర్‌సీ-2లో అమలు పర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ డెఫ్(డీఎస్‌డీ) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కోకన్వీనర్లు భారతి, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీకి పాల్పడిన దొంగ అరెస్ట్

మెహిదీపట్నం, మార్చి 28 : తాళాలు వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న ఓ పాత దొంగను హబీబ్‌నగర్ పోలీసులు గురువారం పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి వద్ద నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు, 2,400 సౌదీ రియాల్, రూ.1,02, 500, ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం మెహిదీపట్నంలోని దక్షిణ, పశ్చిమ మండల డీసీపీ కార్యాలయంలో డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి,ఆసిఫ్‌నగర్ ఏసీపీ కిషన్, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుతో కలిసి వివరాలను వెల్లడించారు.

మల్లేపల్లిలో నివసించే నసీర్‌అహ్మద్ ఇంట్లో ఈ నెల 24 వ తేదీ తెల్లవారు జామున గుర్తుతెలియని దొంగ చొరబడి 16 తులాల బంగారు ఆభరణాలు, రూ.2.50లక్షల నగదు, 3,900 రియాల్, ఫోన్, ల్యాప్ టాప్‌ను ఎత్తుకెళ్లాడు. ఫిర్యాదు అందుకున్న హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ సందీప్ సిబ్బందితో విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగను గుర్తించారు. మల్లేపల్లి అఫ్జల్‌సాగర్ మాంగార్ బస్తీలో నివసించే షేక్ ఖలీల్(33) బ్యాండ్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు.

ఈనెల 24న తెల్లవారు జామున మల్లేపల్లి బడీ మసీద్ సమీపంలోని నజీర్ అహ్మద్ ఇంట్లోకి చొరబడి దొంగతనం చేశాడు. సీసీ పుటేజీల ఆధారంగా గురువారం ఉదయం షేక్ ఖలీల్‌ను హబీబ్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఇతడి వద్ద నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు, 2,400 రియాల్, రూ.1,02,500, ఫోన్, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన హబీబ్‌నగర్ పోలీసులను డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అభినందించారు.

భట్టి విక్రమార్కను కలిసిన దళితరత్న మాణిక్‌రావు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని దళితరత్న అవార్డు గ్రహీత మాణిక్‌రావు అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన నివాసంలో కలవగా డిప్యూటీ సీఎం మాణిక్‌రావును అభినందించారు.

– అబిడ్స్, మార్చి 28

బీఆర్ఎస్ సభ్యత్వానికి మిత్ర క్రిష్ణ రాజీనామా

కార్వాన్, మార్చి 28: కార్వాన్ నియోజకవర్గం నుంచి 2023లో బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ అభ్యర్థిగా పోటీ చేసిన మిత్ర క్రిష్ణ శుక్రవారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ విషయమై ఆయన రాజీనామా లేఖను పార్టీ అధినాయకత్వానికి పంపారు. తనపై నమ్మకంతో కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనతో పాటు బీఆర్ఎస్ నాయకులు అరుణ్‌కుమార్‌తో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు శనివారం కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం

చాంద్రాయణగుట్ట, మార్చి 28 : రంగారెడ్డి జిల్లా పసుమాముల గ్రామానికి చెందిన గౌడ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి కాటం రాజుగౌడ